ప్రతి గ్రామానికి రహదారి ఏర్పాటు చేస్తా : ఎమ్మెల్యే సామేల్

బాధితులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సామేల్

నూతనకల్, జూలై 20 : నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి రహదారిని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గేదెల యజమానులు దుండిగాల లింగరాజు, మల్లెబోయిన కాటమయ్యకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన నష్ట పరిహార చెక్కులను శనివారం ఎమ్మెల్యే అందించి మాట్లాడారు. రహదారులు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా వెంటనే పంచాయతీ రాజ్ శాఖ ఈఈని పిలిపించి రహదారుల నిర్మాణాలను 5 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మండలాధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, కందాల దామోదర్‌రెడ్డి, పసుల అశోక్ తదితరులున్నారు.

బీసీలు ఐక్యంగా ఉండాలి : జాజుల

మహాసభలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

బొడ్రాయిబజార్, జూలై 20 : దేశంలో బీసీ కుల గణన జరిగేంత వరకు ఐక్యంగా పోరాడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న చేపట్టిన బీసీ కుల గణన సాధన యాత్ర ముగింపు సభను శనివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కుల గణన జరిగితే ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు వస్తారని అందుకే ప్రభుత్వాలు బీసీ కుల గణన చేయడం లేదని విమర్శించారు. రాజకీయ పార్టీలు బీసీల లెక్కలు తేలిస్తే జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన 50శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సి వస్తుందని లెక్కలు తీయకుండా తొక్కి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ గణన చేస్తామని ప్రకటించిన బీజేపీ అధికారంలోకి రాగానే మాట మార్చి బీసీ కులాల లెక్కలు తీస్తే దేశ సమగ్రత దెబ్బ తింటుందనే కొత్త రాగం అందుకుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్‌నాయుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర మల్సూర్‌గౌడ్, విక్రమ్, శ్యాం, గణేశ్‌చారి, బాలరాజు, బైరు వెంకన్నగౌడ్, తన్నీరు రాంప్రభు, ఉప్పల మధు, జానయ్య, శేఖర్, విజయ్‌కృష్ణ, డేవిడ్‌గౌడ్, నాగమణి, చనగాని అంజమ్మ, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

- డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్

సమావేశంలో మాట్లాడుతున్న విద్యాధికారి సలీం షరీఫ్

కోదాడ రూరల్, జూలై 20 : విద్యార్థులకు మెరుగైన విద్య కోసం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా భాగస్వాములు కావాలని డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నెలలో ప్రతి మూడో శనివారం సమావేశం నిర్వహిస్తామని, తల్లిదండ్రులు తప్పకుండా హాజరవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తల్లిదండ్రుల పాత్ర కీలకం: హెచ్‌ఎం ప్రభాకర్

తిరుమలగిరి : పాఠశాల అభివృద్ధి, పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో ఉపాధ్యాయులు, తల్లితండ్రుల పాత్ర కీలకమని తాటిపాముల జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ అన్నారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల కమిటీ చైర్మన్ సైదమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన

నేరేడుచర్ల : మండలంలోని సోమారం ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రథం సంస్థ ఆధ్వర్యంలో విద్యపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆరు గ్రామాల్లో కథల పుస్తకాల కిట్లను ఇవ్వనున్నట్లు సంస్థ స్టేట్ హెడ్ రాంబాబు, ప్రోగ్రాం హెడ్ సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగయ్య, ఉపాధ్యాయులు జైహింద్, సంస్థ జిల్లా, మండల కో ఆర్డీనేటర్లు అనసూయ, కలమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కృష్ణ కుమారి పాల్గొన్నారు.

'రుణమాఫీ ఫిర్యాదులను వ్యవసాయ అధికారులు స్వీకరించాలి'

అర్వపల్లి, జూలై 20 : రుణమాఫీ అందలేదని వ్యవసాయ అధికారులకు రైతులు ఫిర్యాదు చేస్తే వెంటనే స్వీకరించాలని ఎఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వెంటనే లక్ష లోపు రుణాలున్న రైతులందరికీ న్యాయంగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ అందలేదని రైతాంగం, బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ఆలీస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ తెలంగాణ అధ్యక్షుడిగా బిషప్ దుర్గం ప్రభాకర్


తెలంగాణ అధ్యక్షుడిగా ప్రభాకర్‌ను ప్రకటిస్తున్న సిస్టర్ ఆలీస్ మద్దినేని

బొడ్రాయిబజార్, జూలై 20 : ఆలీస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ తెలంగాణ అధ్యక్షుడిగా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్‌ను నియమిస్తున్నట్లు ఆలీస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ మెల్ బోర్న్ ఆస్ట్రేలియా సంస్థ ఫౌండర్, చైర్మన్ సిస్టర్ ఆలీస్ మద్దినేని ప్రకటించారు. శనివారం జిల్లా కేంద్రంలోని 4వ వార్డు ఖాసీంపేట బెతస్థ మినిస్ట్రీస్ 17వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని సంస్థను ఇండియాలో ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో న్యూ కవనెంట్ బాపట్ల చర్చి పాస్టర్ సీహెచ్.డేవిడ్, ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ సీహెచ్.శ్యాంప్రసాద్, ఇమ్మాన్యుయేల్, జాన్ కాంతారావు, ఇంజమూరి గాబ్రియేల్, పాస్టర్లు డాక్టర్ జలగం జేమ్స్, డాక్టర్ పంది మార్క్, ఉటుకూరి రాజు, జాన్సన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327685

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- అనుమతి లేకుండా ఆఫీస్ విడిచి వెళ్లకూడదు
- అత్యవసర సేవలకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్

సూర్యాపేట, జూలై 20 : భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి తాము విధులు నిర్వహించే కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పురాతన ఇండ్లను గుర్తించి ఆ ఇండ్లల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాజ్‌వేలు, రోడ్లపై వరద ప్రవాహాలు ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రవాహాలు ఉన్నచోట సిబ్బందిని పెట్టాలని, ప్రజలు గుర్తించేలా ఎర్ర జెండాలు, డేంజర్ బోర్డులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, వాగులు, కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు పెట్టాలని గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులకు సూచించారు. చేపల వేటకు వెళ్లరాదని, అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ ఏడీని ఆదేశించారు. పాత పాఠశాలలు, శిథిలమైన భవనాలను గుర్తించి తాళం వేయాలని డీఈఓ అశోక్‌కు సూచించారు. రోడ్లపై చెట్లు పడిపోతే వెంటనే తొలగించేలా ఆర్ అండ్ బీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేలాడుతున్న కరెంట్ వైర్లను సరిచేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఏఎన్‌ఎం నుంచి మెడికల్ ఆఫీసర్ వరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున అత్యవసర సేవలకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 6281492368 నెంబర్‌కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : తాసీల్దార్ ధ్రువకుమార్

చిలుకూరు : రానున్న మరికొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తాసీల్దార్ ధ్రువకుమార్ అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఎస్ఐ సురభి రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

చిలుకూరు : సమీక్షలో మాట్లాడుతున్న తాసీల్దార్ ధ్రువకుమార్

ముసురుకుంది..

- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

మేళ్లచెర్వు : రేవూరులో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఖాజా అజ్గర్ అలీ

నేరేడుచర్ల, జూలై 20 : మండల వ్యాప్తంగా రెండ్రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. శనివారం 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. గతేడాది సాగర్ కాల్వ నీరు లేక, వర్షాలు సక్రమంగా కురువక రైతులు పూర్తి స్థాయిలో సాగు చేయలేకపోయారు. ఈ వర్షాలతో పాటు ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు వరద వచ్చి చేరుతుండడంతో రైతుల్లో వానకాలం సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి.

సూర్యాపేట : 19వ వార్డులో వరదనీరు సాఫీగా వెళ్లేందుకు గాతులు కొడుతున్న మున్సిపల్ సిబ్బంది

పేటలో పొద్దంతా వాన

బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం పొద్దంతా జల్లు కురుస్తూనే ఉంది. ఉదయం, సాయంత్రం పాఠశాల నుంచి పిల్లలను ఇంటికి తీసుకొచ్చేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడ్డారు. వీధులన్నీ బురదమయంగా మారాయి. పట్టణంలోని 7, 14, 19 వార్డుల్లో వరద నీరు వెళ్లక పోవడంతో ఆయా వార్డుల్లో మున్సిపల్ అధికారులు వరద నీరు సాఫీగా పోయేలా నాలాల్లో జేసీబీతో గాతులు తీయించారు.

రైతు భరోసా అందించాలి : వెంకటేశ్వర్‌రావు

కోదాడ రూరల్, జూలై 20 : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను వెంటనే అందించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు శనివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రుణమాఫీ గందరగోళంగా ఉందని, చాలామంది అర్హులకు అందలేదని విమర్శించారు.

భవన నిర్మాణ కార్మికులకు పథకాల్లో ప్రాధాన్యతనివ్వాలి : ఐఎఫ్‌టీయూ

గరిడేపల్లి, జూలై 20 : భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యతనివ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం పనులు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంఘ నాయకులు శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి : మహేశ్

నూతనకల్, జూలై 20 : ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు బోయిన మహేశ్ కోరారు. మండల కేంద్రంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో వీరస్వామి, వీరకృష్ణ, వెంకన్న, శ్రీనివాస్, యుగేందర్ తదితరులున్నారు.

మార్కెట్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

బొడ్రాయిబజార్, జూలై 20 : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డైరెక్ట్ ఆఫీస్ ద్వారా లైసెన్సులు ఇవ్వాలని కోరుతూ మార్కెట్ గ్రేడ్-2 సెక్రటరీ శ్రీనివాస్‌కు శనివారం వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ, స్వీపర్స్ యూనియర్ అధ్యక్షురాలు కస్తాల శారద, కార్యదర్శి గ్యార ఉపేందర్, నాయకులు ఆర్.సత్తమ్మ, వంగూరి శాంత, కొండా గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలను అమలు చేయాలి : బీజేపీ

నేరేడుచర్ల, జూలై 20 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన నేరేడుచర్ల, పాలకవీడు మండలాల బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : రవికుమార్

నూతనకల్, జూలై 20 : కొర్రీలు, కోతలు పెడుతూ అందరికి పథకాలు అందించకుండా, హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా నాయకుడు కాప రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నాయకులు మద్ది సంజీవరెడ్డి, మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం

నేరేడుచర్ల : సోమారం అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

నేరేడుచర్ల, జూలై 20 : పట్టణ, మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అమ్మమాట - అంగన్‌వాడీ బాట'లో భాగంగా శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 2, 5, 6 వార్డుల్లో, మండలంలోని సోమారం, కల్లూరు, పులగంబండ తండా, బోడల్‌దిన్న కేంద్రాల్లో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, రణపంగ నాగయ్య, వార్డు అధికారులు గోపినాథ్, మధు, హెచ్‌ఎం శ్రీధర్, వెంకట నర్సయ్య, టీచర్లు సరిత, ఉపేంద్ర, ఏఎన్‌ఎంలు సునీత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. .

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ హేమ, సూపర్‌వైజర్ నిర్మల, అశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు కవిత, సైదాబి పాల్గొన్నారు.

మోతె : మండల పరిధిలోని సిరికొండ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంలో సీడీపీఓ శ్రావణి, సూపర్‌వైజర్లు జ్యోతి, సునంద, టీచర్లు, సుజాత, సావిత్రి, ఉష, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండలంలోని డి.కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, కాంతమ్మ, ఆశ వర్కర్లు మట్టమ్మ, నాగమణి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీలుగా సురేశ్, సత్యనారాయణ


సురేశ్‌నాయక్, సత్యనారాయణ

హుజూర్‌నగర్, జూలై 20 : పట్టణ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏజీపీలుగా బానోత్ సురేశ్ నాయక్, నట్టే సత్యనారాయణను నియమిస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కు, సాముల రాంరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

- పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ

సమావేశంలో మాట్లాడుతున్న ఝాన్సీ

కోదాడ, జూలై 20 : మోడీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, గృహహింస మరింత పెరిగాయని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అన్నారు. కోదాడలో శనివారం ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జిల్లా 7వ మహాసభలకు ఆమె హాజరై మాట్లాడారు. స్త్రీ, పురుష, సమానత్వం కోసం పీఓడబ్ల్యూ అనేక పోరాటాలు చేసిందన్నారు. భిన్న జాతులు, మతాల సమాహారమైన భారత జాతీయత స్ఫూర్తికి భిన్నంగా బీజేపీ వ్యవహరిస్తున్నదని విమర్శలు చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, మేకల రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత, బయ్య జయమ్మ, పోలెబోయిన ఐలమ్మ, పి.లక్ష్మీ శాంతమ్మ, గంట కావ్య, సైదమ్మ, ఖాత లింగమ్మ, సామ ఉపేంద్ర, జయసుధ, సంపూర్ణ, వి.సంతోష పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడిన యోధురాలు యలమంచమ్మ : సీపీఎం


వెలిదండలో మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

గరిడేపల్లి, జూలై 20 : నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడిన యోధురాలు గడ్డం యలమంచమ్మ అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని వెలిదండ గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంతాప సభలో ఆయన హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, పారేపల్లి శేఖర్‌రావు, దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యుడు కె.నగేశ్, ధనియాకులు శ్రీకాంత్, ముత్యాలు, నర్సయ్య, యానాల సోమయ్య, కాశయ్య, అర్జున్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా బచ్చు పురుషోత్తం

బొడ్రాయిబజార్, జూలై 20 : సూర్యాపేట జిల్లా వాసవి సేవా సమితి కన్వీనర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన బచ్చు పురుషోత్తాన్ని నియమిస్తున్నట్లు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు పూరి సురేశ్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పురుషోత్తం మాట్లాడుతూ తనపై నమ్మకంతో సేవ చేసే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని, తన నియామకానికి సహకరించిన గౌరవ చైర్మన్ టీజీ వెంకటేశ్, జాతీయ అధ్యక్షుడు పూరి సురేశ్ శెట్టికి కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నడిగూడెంలో ఉపాధ్యాయులకు పీఆర్టీయూ సభ్యత్వం అందిస్తున్న నాయకులు

నడిగూడెం, జూలై 20 : మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో శనివారం పీఆర్‌టీయూ నాయకులు సంఘం సభ్యత్వ నమోదును నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సామినేని శ్రీనివాస్‌రావు, మండలాధ్యక్షుడు గోపిరెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

తుంగతుర్తి ఎస్సీ కాలనీలో రోడ్డుకు అడ్డంగా కూలి ప్రమాదకరంగా ఉన్న తుమ్మ చెట్టు

కూలిన తుమ్మచెట్టును తొలగించరూ..!

తుంగతుర్తి, జూలై 20 : మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షం, ఈదురు గాలులకు భారీ తుమ్మచెట్టు కూలి దారికి అడ్డంగా పడిపోయింది. దీంతో విద్యుత్ తీగలు తెగి కరెంట్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శనివారం ఉదయం విద్యుత్ సిబ్బంది వచ్చి తీగలకు మరమ్మతులు చేసి వెళ్లిపోయారు. కానీ దారికి అడ్డంగా ఒరిగిన తుమ్మ చెట్టును ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రాత్రి వేళలో ప్రయాణం సాగించేవారికి జరుగరాని ప్రమాదం జరుగకముందే అధికారులు స్పందించి చెట్టును తొలగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

ఖైదీలతో మాట్లాడుతున్న పి.శ్రీవాణి

సూర్యాపేట లీగల్, జూలై 20 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి సూర్యాపేట సబ్ జైలును శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలతో మాట్లాడుతూ మంచి నడవడి కను అలవర్చుకోవాలని సూచించారు. చెడు మార్గంలో నడిచి జీవితాన్ని పాడు చేసుకోవద్దని హితవు పలికారు. అనంతరం ఖైదీలకు ఇచ్చే ఆహారాన్ని తనిఖీ చేశారు. డిఫెన్స్ న్యాయవాది వై.సత్యనారాయణ పిళ్లె, న్యాయవాదులు జె.శశిధర్, ఎం.వెంకన్న పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి

మేళ్లచెర్వు, జూలై 20 : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణ-విద్యార్థుల పాత్ర అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిస కాకుండా భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం ఈ విషయమై వారికి ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారపరెడ్డి, నిర్వాహకులు రవి, అంజి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి : డాక్టర్ హరినాథ్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ హరినాథ్

నడిగూడెం, జూలై 20 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, కావాల్సిన మందులు అందించారు. అనంతరం సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, అశ వర్కర్లు లక్ష్మి, సైదమ్మ, శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడమే బరోడా లక్ష్యం : శ్రీనివాస్


కేక్ కట్ చేస్తున్న బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్

బొడ్రాయిబజార్, జూలై 20 : వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా పని చేస్తున్నదని సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం బ్యాంక్ ఆవరణలో కేక్ కట్ చేసి, వినియోగదారులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. 1908 జూలై 20న ఆవిర్భవించిన బ్యాంకు 9,600ల బ్రాంచీలతో రూ.24లక్షల కోట్ల వ్యాపారంతో అతి పెద్ద బ్యాంకుల్లో దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. డిపాజిట్ రేట్ సీనియర్లకు 7.90, మిగతావారికి 7.40 ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గండూరి శంకర్, శింగిరికొండ రవీందర్, సాత్విక్, బ్యాంకు ఉద్యోగులు జాన్, మహేశ్, రాకేశ్, పవన్, హరీశ్ ఉన్నారు.